

సోమశిలలో 50.087 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారం 50.087 టీఎంసీల నీరుంది. పెన్నార్ డెల్టాకు 4030, ఉత్తరదక్షిణ కాలువలకు 80 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.99,800
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1గ్రా)	రూ.9.045
3శాతం జీఎస్టీతో	రూ.9,316
నవర (8గ్రా)	రూ.74,528

వాతావరణం

గరిష్టం/కనిష్టం
40.1 /28.5

జిల్లాలో ఆదివారం పొడి వాతావరణం ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. గాలిలో తేమ శనివారం 58 శాతంగా నమోదైంది.

న్యూస్‌రీల్

సీ వాటర్ పైప్‌లైన్ లీకేజీ

- వృథాగా పోతున్న నీరు



సీ వాటర్ పైప్‌లైన్ నుంచి లీకవుతున్న నీరు

ముత్తుకూరు (పొదలకూరు): నేలటూరులోని దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం సీ వాటర్ పైప్‌లైన్ లీకయి నీరు వృథాగా పోతోంది. గత కొద్దిరోజులుగా ఇలా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. పైల్‌లైన్ లీకేజీని అరికట్టకుండా కాలయాపన చేస్తుండడంతో భారీగా నీరు పోతోంది. ఈ సందర్భంగా జెన్కో ఎస్ఈ మాట్లాడుతూ బకింగ్‌హామ్ కాలువ దిగువన ఉన్న ప్రవాహం వేగానికి పైల్‌లైన్లో చిన్నపాటి రంధ్రాలు పడి నీరు లీకవుతోందని, సంబంధిత కాంట్రాక్టర్‌ను మరమ్మతులు చేయాల్సిందిగా ఆదేశించామన్నారు. నాలుగురోజుల్లో లీకేజీని అరికడతామన్నారు.

యూటీఎఫ్ ధర్నా రేపు



డీఈఓకు వినతిపత్రమిస్తున్న నాయకులు

నెల్లూరు (టౌన్): పాఠశాలల పునఃవ్యవస్థీకరణలో లోపాలు, పదోన్నతుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ తెలిపారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ బాలాజీరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైట్‌లో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న ఉపాధ్యాయులను మిగులు లేని పాఠశాలలకు కేటాయించమని రాష్ట్ర విద్యాశాఖాధికారులు సూచించినా డీఈఓ అమలు పరచలేదన్నారు. దాంతో ధర్నా చేయబోతున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ డిపోలో సమస్యల పరిష్కారానికి కృషి



డిపోను పరిశీలిస్తున్న సురేష్‌రెడ్డి

కందుకూరు: ఆర్టీసీ డిపోలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపోను ఆయన సందర్శించారు. గ్యారేజ్ ప్రస్తుత పరిస్థితి, డిపో ఆవరణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షాకాలంలో నీరు నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డిపో మేనేజర్ ఆర్ శ్రీనివాసరావు, ఎంఎఫ్ రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ డిపో మేనేజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

రూల్స్ బేఖాతర్!

▸▸ ఎటువంటి అనుమతులు లేకుండానే.. ▸▸ గొలగమూడి వద్ద పశువుల సంత



సంతలో పశువులు

- నిర్వాహకులకు టీడీపీ నేతల అండ
- క్రయవిక్రయదార్ల నుంచి భారీగా కమీషన్లు
- కొనుగోలు చేసిన మూగజీవాలు చెన్నై, కేరళలోని కబేళాలకు తరలింపు

అది ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న పశువుల సంత. రైతులు తమ పశువులను ఇక్కడ అమ్మకానికి తీసుకురాగా వాటిని కొనుగోలు చేసిన వారు నిర్దాక్షిణ్యంగా వాటిని కబేళాలకు తరలిస్తున్నారు. సంత నిర్వహణలో టీడీపీ నేతలకు భాగస్వామ్యం ఉండడంతో అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ఎలాంటి అనుమతులు లేకుండా గతంలో నెల్లూరు నగరం, కోవూరు నియోజకవర్గాల్లో కొంతకాలం ఇటువంటి పశువుల సంతలు నిర్వహించారు. తర్వాత అక్కడి నుంచి వారిని తరిమేయడంతో ఇపుడు సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం గొలగమూడి క్రాస్‌రోడ్డు వద్దకు చేరారు. ఇక్కడ ప్రతి శుక్రవారం సంతను నిర్వహిస్తున్నారు. ఇక్కడ పశువుల అమ్మకందారులు, కొనుగోలుదారుల నుంచి కమీషన్ల రూపంలో పెద్దమొత్తంలో వసూలు చేస్తున్నారు. అనారోగ్యానికి గురయ్యే పశువులను వదిలించుకునేందుకు పాడిరైతులు సంతలో అమ్ముకునేందుకు వస్తుంటారు. వాటిని కొనుగోలు చేసిన వారు ఇక్కడి నుంచి చెన్నై, కేరళ రాష్ట్రాలలో కబేళాలకు తరలిస్తున్నారు. అక్కడ పశు మాంసానికి డిమాండ్ ఉండడంతో ప్రతి శుక్రవారం పెద్ద ఎత్తున ఆవులు, గేదెలు, దూడలను లారీల్లో తరలిస్తున్నారు. ఇందుకోసం నిర్వాహకులు అధికారులతో పాటు, రాజకీయ నాయకులు, ముఖ్యనేతలను ప్రసన్నం చేసుకుని నిరాటంకంగా తమ పని పూర్తి చేసుకుంటున్నారు.

అనుమతులు లేకుండానే..

గొలగమూడి క్రాస్ రోడ్డు వద్ద సంతను నిర్వహిస్తున్న నెల్లూరు నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు పొందలేదు. గతంలో కోవూరు నియోజకవర్గం పడుగుపాడు, రేగడిచెలిక గ్రామాల వద్ద సంతను నిర్వహించేవారు. సంతను అక్రమంగా నిర్వహిస్తున్న తీరుపై సాక్షిలో కథనాలు రావడంతో నియోజకవర్గ ముఖ్యనేత సంత నిర్వాహకులను తరిమేశారు. దీంతో నిర్వాహకులు సర్వేపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు ముఖ్యనేతను ప్రసన్నం చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఫలితంగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రతి శుక్రవారం సంతను నిర్వహిస్తున్నారు. ఇక్కడ మూగజీవాలను కొనుగోలు చేసేవారు వాటిని కోతకు తరలిస్తున్నారు. సాధారణంగా ఎవరైనా పశువుల సంత ఏర్పాటు చేయాలంటే సంబంధిత పంచాయతీ తీర్మానం చేసి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఇలాంటివేమీ లేకుండానే సంత నిర్వాహకులు ఇష్టానుసారం తమపని కానిస్తున్నారు. సంత నిర్వహణతో వచ్చే లాభంలో కొంత మొత్తం అధికారులు, రాజకీయ నాయకులకు మామూళ్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది.



పశువులు తరలించేందుకు సిద్ధంగా ఉన్న లారీ

పశువుల అక్రమ రవాణా

సంతలో కొనుగోలు చేసే పశువులను కబేళాలకు తరలించాలంటే పసుసంవర్ధకశాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. ఒట్టిపోయిన పశువులనే కబేళాలకు తరలించాలి. కానీ సాధారణ పశువులను, అనారోగ్యానికి గురైన వాటిని కూడా సంతలో విక్రయిస్తున్నారు. వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసిన వారు చెన్నై, కేరళ రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇందుకు ఎలాంటి అనుమతులు లేకున్నా సజావుగా వాటిని తరలించడం చూస్తే నిర్వాహకుల పలుకుబడి అర్థం అవుతుంది. హైవేపై పశువుల లారీలు వెళుతున్నా పట్టించుకునే వారు లేరు.

హిందుత్వ వాదులు ఎక్కడ..?

జాతీయ రహదారులపై పశువుల లోడుతో (అవి కనిపించకుండా టార్పాలిన్‌లు కప్పుతారు) వాహనాలు తమిళనాడు, కేరళకు వెళుతూనే ఉన్నాయి. వాటిని కోతకు తరలిస్తున్నారు. ఇందులో గోమాతగా కొలిచే ఆవులు కూడా ఉంటున్నాయి. అయినా హిందుత్వవాదులు అటుకేసి చూడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

బాబుది జేబులు
నింపుకొనే స్కీం

- మహిళలకు కుట్టుమెషీన్ల పంపిణీ పేరుతో మోసం
- రూ.154 కోట్లు దండుకోవడానికి కుట్ర
- వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సునంద ధ్వజం



మాట్లాడుతున్న సునంద

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ స్కీం ప్లాన్ చేసినా దాని వెనుక స్కాం తప్పకుండా ఉంటుందని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సునంద ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బలహీనవర్గాల మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని చెప్పుకొంటూ కూటమి ప్రభుత్వం భారీ అవినీతికి తెరదీసిందన్నారు. చంద్రబాబు ఐటీ తెచ్చానని చెప్పుకొంటారు. ఏఐ టెక్నాలజీ గురించి మాట్లాడతారు. డ్రోన్లు వాడాలంటారు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలంటారు. చివరికి మహిళలకు కుట్టుమెషీన్లు పంపిణీ చేస్తాడు. కుట్టుమెషీన్ల పంపిణీ ద్వారా వారిని ఏ విధంగా ఐటీ ఉద్యోగులను చేస్తాడో అర్థంకాదని సునంద అన్నారు. కుట్టుమెషీన్ల పంపిణీ పేరుతో తన అనుచరుల జేబులు మాత్రం బాగానే నింపుతున్నారన్నారు.

ఒక్కో లబ్ధిదారు పేరుతో రూ.16 వేలు దోపిడీ

రూ.221 కోట్లతో కూటమి ప్రభుత్వం కుట్టుమెషీన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. 1,02,832 మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి కుట్టుమెషీన్లు అందించే పేరుతో చేపట్టిన స్కీమ్‌లో దాదాపు రూ.154 కోట్లకు పైగా దండుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళలకు శిక్షణ ఇస్తామని చెప్పిన చంద్రబాబు, ఆ పనులు ప్రారంభించకుండా దోపి డీకి మాత్రం డోర్లు బార్లా తీశారన్నారు. ఈ పథకానికి రూ.221 కోట్లు అంచనా వేస్తే రూ.75.06 కోట్లకే లెక్క ఉన్నాయన్నారు. మిగిలిన రూ.154 కోట్లకు లె క్కలే లేవన్నారు. ఈ దామాషాలో ఒక్కో లబ్ధిదారుని పేరుమీద రూ.16వేల వరకు దోపిడీ జరుగుతుందని స్పష్టమవుతోందని తెలిపారు. మొబిలైజేషన్ అడ్వాన్సు పేరుతో బీసీ, ఈడబ్ల్యుఎస్, కాపు మహిళలకు టైలరింగ్ శిక్షణ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా మొబిలైజేషన్ అడ్వాన్సుగా రూ.25 కోట్లు కాంట్రాక్టర్లకు దోచి పెట్టేందుకు రంగం సిద్ధమైందని తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్రాల్లో పేరున్న శిక్షణా సంస్థలు ఉన్నప్పటికీ వాటిని కాదని ఆంధ్రప్రదేశ్ బీసీ సహకార సంస్థ ద్వారా ఈ పథకాన్ని చేపట్టి భారీ స్కాంకు తెరతీశారన్నారు. టెండర్లలోనూ మాయాజాలంతో ఈ పథకాన్ని తమవారికే చెందేలా పావులు కదుపుతున్నారన్నారు. శిక్షణ పేరుతో 50 రోజుల్లోనే మొత్తం బిల్లులు కింద లాగేసేందుకు పథకం రూపొందించారని ఆరోపించారు. వైఎస్ జగన్ హయాంలో మహిళలు తలెత్తుకుని జీవించేలా పథకాలను రూపొందించారన్నారు. ఈబీసీ నేస్తం, జగనన్న చేయూత, ఆసరా, అమ్మ ఒడి పథకాల ద్వారా మహిళలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీలను అడ్డం పెట్టుకుని భారీ దోపిడీకి పాల్పడుతోందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలు పాల లావణ్య, నెల్లూరు రూరల్ మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రమాదేవి, మహిళా నాయకులు బషీర, హైమావతి, నర్మద తదితరులు పాల్గొన్నారు.

షేర్స్ పేరిట సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి టోకరా

- రూ.30.62 లక్షలు దోచేసిన సైబర్ మోసగాళ్లు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

నెల్లూరు(క్రైమ్): సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నా కొందరు మోసానికి గురవుతూనే ఉన్నారు. తాజాగా షేర్స్‌లో పెట్టుబడులు పెడితే లాభాలు అధికంగా వస్తాయని నగరానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వద్ద రూ.30.62 లక్షలు దోచేశారు. పోలీసుల సమాచారం మేరకు... చిన్నబజారు పోలీసుస్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న నాగేంద్ర సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఆయనకు ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుల్లో ఖాతాలున్నాయి. ఈ ఏడాది మార్చి 12న ఆయన ఇన్‌స్టాగ్రామ్‌కు ఆన్‌లైన్ ట్రేడింగ్‌పై లింక్ వచ్చింది. లింక్‌ను ఓపెన్ చేయగానే ఆయన వాట్సాప్ నంబర్‌కు రితూ వోహోరా అనే మహిళ తాను ఓ ఆన్‌లైన్ కంపెనీకి చెందిన ప్రతినిధినని పరిచయం చేసుకుంది. ఆన్‌లైన్ మార్కెటింగ్, షేర్స్‌లో లాభాలు వచ్చేందుకు సలహాలు, సూచనలిస్తామని నమ్మబలికి తమ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించింది. గుడ్డిగా నమ్మిన ఆయన యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని అందులో తన పాన్, ఆధార్, బ్యాంకు వివరాలను పొందుపరిచారు. ఆమె చెప్పిన సమయానికి నాగేంద్ర షేర్స్ కొనుగోలు, అమ్మకాలు చేయడంతో రూ.1.66 లక్షలు ఆదాయం వచ్చింది. అనంతరం పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే రెట్టింపు ఆదాయం వస్తుందని చెప్పడంతో నాగేంద్ర అప్పులు చేసి మార్చి 18వ తేదీ నుంచి నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు పలు దఫాలుగా రూ.30,62,488 డిపాజిట్ చేశారు. వారు అకౌంట్‌లో రూ.38,74,744 ఉన్నట్లు ఆయనకు చూపెట్టారు. ఆదాయం వచ్చిందనుకున్న ఆయన ఇటీవల ఆ నగదు డ్రా చేసేందుకు యత్నించగా అవి రాలేదు. కంపెనీ కస్టమర్ కేర్‌ను సంప్రదించగా కమీషన్ కింద మరో రూ.12,17,465 తిరిగి డిపాజిట్ చేస్తే మొత్తం నగదు డ్రా చేసుకోవచ్చని చెప్పారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు ఈనెల 8వ తేదీన ఎన్‌సీఆర్‌సీ పోర్టల్‌లోను, శనివారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

13వ రోజుకు చేరిన
సీహెచ్‌ఓల నిరసన



నిరసన తెలుపుతున్న సీహెచ్‌ఓలు

నెల్లూరు(అర్బన్): న్యాయమైన తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను ఆపే ప్రసక్తేలేదని సీహెచ్‌ఓల అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఆదిల్ అన్నారు. తమ డిమాండ్లు తీర్చాలంటూ గ్రామ స్థాయిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లను మూసేసి నెల్లూరులోని జిల్లా వైద్యశాఖ కార్యాలయం వద్ద సీహెచ్‌ఓలు (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు) చేస్తున్న నిరసన దీక్షలు శనివారం నాటికి 13వ రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆదిల్ మాట్లాడుతూ తమ ఆందోళనలకు ప్రభుత్వం స్పందించకపోవడంతో నల్లమాస్కలతో కళ్లకు గంతలు కట్టుకుని న్యాయం చేయాలని న్యాయదేవతను వేడుకున్నామన్నారు. ఇప్పటికైనా తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని, జాతీయ ఆరోగ్యమిషన్ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతనం పెంచాలని, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల అద్దెలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భానుమహేష్, నాయకులు సురేష్, కృష్ణవేణి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

సరుకులు బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తే కేసులు



మాట్లాడుతున్న డీఎస్‌ఓ

నెల్లూరు (పొగతోట): నిత్యావసర సరుకులను బ్లాక్ మార్కెట్‌కు తరలించి అధిక ధరలకు విక్రయించేవారిపై కేసులు నమోదు చేస్తామని డీఎస్‌ఓ విజయ్‌కుమార్ హెచ్చరించారు. అధికారులు, వ్యాపార సంస్థల ప్రతినిధులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపార సంస్థల్లో అందుబాటులోఉన్న నిల్వలు ధరల వివరాలను ప్రతిరోజూ బోర్డులో నమోదు చేయాలని సూచించారు. నిత్యావసర సరుకులు అధిక మొత్తంలో నిల్వ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఎస్‌ఓ అంకయ్య, వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

52 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



వెంకటాచలం: పాల వ్యాన్లో అక్రమంగా తరలిస్తున్న 52 బస్తాల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. వెంకటాచలం టోల్‌గేట్ సమీపంలో వాహనాల తనిఖీలను విజిలెన్స్ సీఐ శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. ఈ క్రమంలో తిరుపతి నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న పాల వ్యాన్‌ను తనిఖీ చేయగా, 52 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

వెంకటాచలం: కత్తితో భార్య గొంతు కోసి హత్య చేసిన కేసులో నిందితుడు పచ్చిపాల బాబును పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. మండలంలోని చవటపాళెం పంచాయతీ అబ్బిసాహెబ్‌కండ్రిగలో పచ్చిపాల భారతి గొంతును కత్తితో ఆమె భర్త ఈ నెల ఏడో తేదీ రాత్రి కోసి దారుణంగా హత్య చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో నిందితుడ్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా, 14 రోజుల రిమాండ్ విధించారు.

గడ్డివామి దగ్ధం



తోటపల్లిగూడూరు: మండలంలోని పేడూరు కొలిదిబ్బ గిరిజన కాలనీకి చెందిన గిరిజన దంపతులకు సంబంధించిన పదెకరాల గడ్డివామి శుక్రవారం అర్ధరాత్రి దగ్ధమైంది. బాధితులు ఎంబేటి రవి, సుమతి దంపతుల వివరాల మేరకు.. పాడి గేదెల కోసం గడ్డిని కొనుగోలు చేసి వామిని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో ఆర్పేందుకు కాలనీ వాసులు యత్నించారు. ఘటనలో సుమారు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లింది. బాధితులను సీపీఎం నేతలు లక్ష్మయ్య, రాధయ్య, శేఖర్ తదితరులు పరామర్శించారు.

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం


సాయితేజ (ఫైల్)

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన బుచ్చిరెడ్డిపాళెంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని ఓ షోరూమ్‌లో బైక్ వాటర్ సర్వీస్ పాయింట్‌లో సాయితేజ (19) పనిచేస్తున్నారు. ఈ క్రమంలో షోరూమ్‌లో విద్యుదాఘాతానికి గురయ్యారు. వెంటనే పట్టణంలోని సీహెచ్‌సీకి సహచరులు తరలించారు. పరిశీలించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందారని నిర్ధారించారు. కుమారుడు మృత్యువాత పడటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కండలేరులో నీటి నిల్వ

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం నాటికి 44.57 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. సత్యసాయి గంగకు 850, పిన్నేరుకు 20, లోలెవల్‌కు 60, హైలెవల్‌కు 70, మొదటి బ్రాంచ్ కాలువకు 70 క్యూసెక్కులను విడుదల చేస్తున్నామని వివరించారు.

పొదలకూరు నిమ్మ ధరలు

పెద్దవి: రూ.80 సన్నవి: రూ.40
పండ్లు: రూ.25

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్):	130
లేయర్ (లైవ్):	110
బ్రాయిలర్ చికెన్:	234
బ్రాయిలర్ స్కిన్‌లెస్:	260
లేయర్ చికెన్:	187



నమో.. నారసింహ

విశేషాలంకారంలో నృసింహుడు



ఊంజల్‌సేవ




హనుమంతవాహనంపై కొలువుదీరి

- సరస్వతీ అలంకారంలో నృసింహుడు
- హంసవాహనంపై విహారం

రాపూరు: బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి హంసవాహనంపై సరస్వతీ అలంకారంలో కొలువై భక్తులను కటాక్షించారు. కోనలోని క్రేన్ మండపంలో హంస వాహనాన్ని వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి అందులో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని కొలువుదీర్చారు. విశేషంగా అలంకరించి మేళతాళాలు, వేదమంత్రాలు, వేద పారాయణం మధ్య కోన మాడవీధుల్లో విహరించారు. ఏసీ శ్రీనివాసులురెడ్డి, ఫెస్టివల్ కమిటీ సభ్యులు చెన్ను తిరుపాల్‌రెడ్డి, సోమయ్య, ఉప ప్రధానార్చకులు పెంచలయ్య, సీతారామయ్య, టీటీడీ ఆగమ పండితుడు రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా స్నపన తిరుమంజనం

స్నపన తిరుమంజనాన్ని మధ్యాహ్నం నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను పాలు, పెరుగు, తేనె, వివిధ రకాల పండ్ల రసాలు, చందనం, పసుపు, కొబ్బరి నీటితో అభిషేకించారు. పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మి దేవేరులను తిరుచ్చిలో కొలువుదీర్చి ఊంజల్‌సేవను సహస్రదీపాలంకరణ మండపంలో నిర్వహించారు. హనుమంతసేవను రాత్రి జరిపారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ క్షేత్రోత్సవాన్ని నిర్వహించారు.

నృసింహ జయంతి నేడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా పూలంగిసేవ, సింహవాహన సేవ, స్నపన తిరుమంజనం, సహస్రదీపాలంకరణ సేవ, బంగారు గరుడసేవను ఆదివారం నిర్వహించనున్నారు. నృసింహ జయంతి సందర్భంగా భక్తులు విశేషంగా తరలిరానున్నారు.


నృత్య ప్రదర్శన

ప్రచారార్భాటాలే తప్ప చేస్తోందేమీలేదు

- మంత్రి నారాయణకు పబ్లిసిటీ పిచ్చి
- విమర్శించిన ఊటుకూరు నాగార్జున


మాట్లాడుతున్న నాగార్జున

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ప్రచారార్భాటాలే తప్ప నగరానికి మంత్రి నారాయణ చేస్తోందేమీ లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ధ్వజమెత్తారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో శనివారం ఆయన మాట్లాడారు. మంత్రికి పబ్లిసిటీ పిచ్చి పట్టుకుందని, ఇందులో భాగంగానే భగత్ సింగ్ కాలనీలో 1400 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తున్నామంటూ డప్పు కొట్టుకుంటున్నారని విమర్శించారు. గతంలో వరద ముంపునకు గురైన సమయంలో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చి కాలనీవాసుల పరిస్థితిని చూసి శాశ్వత రక్షణ కల్పించేలా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.100 కోట్లను మంజూరు చేసిన అంశాన్ని గుర్తుచేశారు. అక్కడి 3500 కుటుంబాలకు పొజిషన్ సర్టిఫికెట్లను మంజూరు చేయాలని ఆదేశించడంతో అదే రోజున జారీ అయ్యాయని వివరించారు. గత ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరొస్తుందనే ఉద్దేశంతో ఆగమేఘాలపై ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని తెరపైకి మంత్రి తెచ్చారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలోనే నగరం అభివృద్ధి చెందిందని, ఈ విషయమై చర్చకు టీడీపీ నేతలు సిద్ధమాని సవాల్ విసిరారు. 13వ డివిజన్లో నిర్మించిన మూడు పార్కులను తాను అభివృద్ధి చేశానంటూ ఆయన గొప్పలు చెప్పుకొంటున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల అనంతరం ఆ పార్కుల్లో పనిచేస్తున్న సిబ్బందిని మంత్రి నారాయణ తొలగించారని ఆరోపించారు. అదే డివిజన్లోని టీడీపీ నేతలకు రూ.50 లక్షల కాంట్రాక్ట్ పనులను అప్పగించి వారి అనుచరులకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పార్కుల అభివృద్ధి పనుల పేరుతో ఎంత అవినీతి జరుగుతోందో అర్థం చేసుకోవాలని కోరారు. తాము శంకుస్థాపన చేసి పూర్తయిన పనులను టీడీపీ నేతలు ప్రస్తుతం ప్రారంభిస్తున్నారే తప్ప, వారు చేసిందేమీలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని హితవు పలికారు.

‘వెరిటాస్’కు ప్రభుత్వ అనుమతి



మాట్లాడుతున్న శేషారెడ్డి

తిరుపతి కల్చరల్: తిరుపతిలో 22 ఏళ్లుగా బీఎ స్పార్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూ.. వారి ఉన్నతి, దేశ రక్షణకు అందిస్తున్న సేవలను గుర్తించి మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ సైనిక్ స్కూల్ అనుమతి పొందామని వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ శేషారెడ్డి తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో శనివారం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ గుర్తింపుతో దేశ భద్రత కోసం వెరిటాస్ సైనిక్ స్కూల్ ముందడుగేస్తోందని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సైనిక్ స్కూల్ అనుసంధానంతో కరికులమ్, యాక్టివిటీస్, కాంపిటీషన్స్ తదితరాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించనున్నామని వివరించారు. ఆలిండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ పరీక్షల ద్వారా కౌన్సెలింగ్‌ను నిర్వహించి సీట్లను కేటాయించనున్నామని వెల్లడించారు. స్కూల్ డైరెక్టర్లు శ్రీకర్‌రెడ్డి, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

కండలేరులో పడి పాడి రైతు మృతి


వీరాస్వామి (ఫైల్)

మనుబోలు: కాలు జారి కండలేరు వాగులో పడి పాడి రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని యాచవరంలో చోటుచేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన రాపూరు వీరాస్వామి (65) పశువులను మేపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మేతకెళ్లిన పశువులు శుక్రవారం రాత్రయినా ఇంటికి రాకపోవడంతో వెతికేందుకు వెళ్లారు. ఈ సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కండలేరు వాగులో పడి మృతి చెందారు. గేదెల కోసమని వెళ్లిన వీరాస్వామి ఎంతకీ రాకపోవడంతో చుట్టుపక్కల బంధువులు వెతకగా, కండలేరులో శవమై కనిపించారు. మృతుడికి భార్య లక్ష్మమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఉసురు తీసిన బెట్టింగ్ భూతం

పొదలకూరు: బెట్టింగ్ భూతానికి యువకుడు బలైన ఘటన మండలంలోని సూరాయపాళెంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన పెంచలచరణ్‌రెడ్డి ఇంజినీరింగ్ చదువుతూ మధ్యలో మానేసి ఇంటి వద్ద ఉంటూ వ్యవసాయ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో తన మామ ఫోన్ ద్వారా కొంత మొత్తాన్ని ఆన్‌లైన్ బెట్టింగ్‌కు వాడుకున్నారు. ప్రశ్నిస్తారనే భయంతో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబసభ్యులు వెంటనే నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చైన్ స్నాచర్ల అరెస్ట్


వివరాలను వెల్లడిస్తున్న ఎస్సై శివరాకేష్


స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

మనుబోలు: చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన కేసులో నలుగురు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్లో శనివారం నిర్వహించిన సమావేశంలో నిందితుల వివరాలను ఎస్సై శివరాకేష్ వెల్లడించారు. గూడూరులోని నర్సింగరావుపేటకు చెందిన మంగాపురం హేమంత్, మాళవ్యనగర్‌కు చెందిన కంకి శ్రీహరి, జానకిరామ్‌పేటకు చెందిన దువ్వూరు మహేష్, సైదాపురం మండలం చాగణానికి చెందిన రాగిపాటి శివమణి చెడు వ్యసనాలకు బానిసలయ్యారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు తెరలేపారు. ఈ క్రమంలో బైక్‌పై ఈ నెల ఐదున వెళ్తూ, పిడూరు రోడ్డులో అంగడి నిర్వహిస్తున్న చెన్ను రమణమ్మ ఒంటరిగా ఉండటాన్ని గమనించారు. దగ్గరికి వెళ్లి థమ్సప్ కావాలని అడిగారు. దీన్ని ఇచ్చేందుకు ఫ్రిజ్‌ను ఆమె ఓపెన్ చేస్తుండగా మెడలోని బంగారు గొలుసు, పగడాల దండను లాక్కొని పరారయ్యారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం వెతకసాగారు. ఈ క్రమంలో వీరంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద వీరిని చూసి నిందితులు పరారయ్యేందుకు యత్నిస్తుండగా, పొదలకూరు సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సై, సిబ్బందితో కలిసి పట్టుకొని అరెస్ట్ చేశారు.

14 సవర్ల ఆభరణాల స్వాధీనం

నిందితులను తమదైన శైలిలో పోలీసులు విచారించగా, గూడూరు – 2 టౌన్‌లో నమోదైన ఓ కేసులో బంగారు చైన్, డాలర్.. మరో కేసులో బంగారు చైన్.. గూడూరు రూరల్‌లో నమోదైన కేసులో బంగారు చైన్, తాళిబొట్టు, ఒక కాసు, రెండు గుండ్లను చోరీ చేశారనే విషయం తేలింది. మొత్తం నాలుగు చోరీల్లో 14 సవర్ల బంగారు ఆభరణాలను వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించడంలో చొరవ చూపిన సీఐ, ఎస్సైతో పాటు ఏఎస్సై వెంకటేష్, సిబ్బంది మణి, ఖాజాహుస్సేన్, సురేష్, ముకేష్, మాధవరావు, రమేష్, శివకు రివార్డులను ప్రకటించారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

DIRECT FINAL YEAR

■ **Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA, Regular/lateral entry. 9381287629 [T-2425]

REAL ESTATE

■ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు, అపార్టుమెంట్ లోని ఫ్లాట్స్ అమ్ముటకు, కొనుటకు సంప్రదించండి. 73863 85338. [NA-24136]

■ స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడు, పడారుపల్లి, కొండాయపాలెం, కల్లూరుపల్లి, బి.బి. నెల్లూరు, కాకుటూరు, బి.వి.నగర్ ఏరియాలలో అన్ని లేఅవుట్ల నందు ప్లాట్లు కొన॥ 98494 89529. [NA-11300]

COMMERCIAL BUILDING FOR SALE

■ Commercial property 33x133 (61 ankanams), in Jonnalagadda Vari Veedhi, Trunk Road, Nellore. Highly suitab le for commercial complexes, banks, etc., for sale Contact :9849699699 [SCA-25003289]

FLAT FOR SALE

■ Newly Constructed 2 BHK Flats for sale in iskoncity Nellore, Ready to Occupy. Loan facility. Owner: 8142961601 [HA-5400]

■ 2 BHK 1170sft E/F, 4th Floor Flat for Sale Magunta Layout Saraswathi Nagar Nellore Ph: 8885262379 [SCA25003555]

■ 46 లక్షలకే 3 BHK Flat. 100% వాస్తు, 1550 Sft. ఫస్ట్ 3 కస్టమర్స్‌కు మాత్రమే అల్లీపురం రోడ్, వేమారెడ్డి నగర్, నెల్లూరు. సంప్ర : 92464 33376, 89198 76086 [V- 2797]

FOR SALE

■ ప్లాట్ నం. 198, 33.5 అంకణాల స్థలం. ధనలక్ష్మీపురం సహజా లేఅవుట్‌లో అమ్మబడును. సెల్ : 9010403364 [HA-4735]

HOUSE FOR SALE

■ నరుకూరు సెంటర్, నెల్లూరు నందు గేటెడ్ కమ్యూనిటీ NUDA వెంచర్‌లో ప్రీమియం క్వాలిటి 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. 83318 33946, 94935 50999. [NA-24159]

■ నెల్లూరు, హరనాథపురం 2వ వీధి రామాలయం దగ్గర 33 అంకణముల స్థలములో 3 అంతస్తులు బిల్డింగ్ అమ్మబడును. నో మీడియేటర్. 8328380032. [NA-11299]

■ కౌస్తుభం ఎస్టేట్స్, నరుకూరు. 7 అం॥ స్థలంలో 20 అం॥ కట్టుబడితో 3 అంతస్తులు నెలకి 15,000 అద్దె వచ్చే ఇల్లు కేవలం 45 లక్షలు మాత్రమే. సంప్ర॥ 9440155245. [NA-24114]

■ నెల్లూరు టౌన్, రంగనాయకుల పేట నందు మూడు ఫ్లోర్స్ ఇల్లు అమ్మకానికి కలదు. రెడీ టు షిఫ్ట్. 1.6C. Cell: 8522884004 [HA-11446]

LAND FOR SALE

■ నెల్లూరు, వెంకటాచలం మండలం, GVR పాళెంలో 9 ఎకరాల పంటపొలం అమ్మబడును. (No Mediators) for more details Contact : 99857 62451 [NA-6937]

PLOT FOR SALE

■ Plot for sale 33 Ankanams, 2nd line from Highway Bujabuja Nellore. Contact : 7337468848. [NA-5516]

■ నెల్లూరు నవాబుపేట సర్కిల్‌లో 75 అంకణములు (53 అడుగులు వెడల్పుతో) కమర్షియల్ స్థలం మొత్తంగాని,సగం అయినా అమ్మబడును. సంప్ర: 93471 13459. [NA-11291]

■ నెల్లూరుమాగుంటలేఔట్‌కింగ్స్‌కోర్టులో 55 అ॥ తూర్పు ఫేస్ ప్లాట్ మైపాడు రోడ్, రావూరు దగ్గర తారు రోడ్డు కు 1ఎకరాపొలం అమ్మకం. 7687877999. [NA-2839]

■ NH-5హైవేకనుమూరుఆర్చికుడిప్రక్కన వెంకటాచలం(మం)వెన్నెలగార్డెన్స్‌లో 27.30 అం॥ల తూర్పు ముఖం ప్లాట్ నెం.121, అమ్మ॥.7997938055,9490841899. [NA-6907]

కమర్షియల్ స్థలం అమ్మబడును

నెల్లూరు నగరం, స్టోన్ హౌస్‌పేట, నవాబుపేట సర్కిల్‌లో 46 అంకణములు & 29 అంకణములు కమర్షియల్ స్థలం అమ్మబడును. సంప్రదించండి 9347113459, 9703826786

■ నెల్లూరు పొదలకూరు రోడ్డు Lakeview కాలనీ నందు రెండు 67 అంకణాల కాళీ స్థలాలు అమ్మబడును మరియు తూర్పు పడమర 30 అడుగుల రోడ్డు పూర్తిగా గాని లేక 16.66 బిట్స్‌గా అమ్మబడును. ZP కాలనీ 2nd లైన్ నందు పడమర వాకిలి 33.33 ప్లాటు అమ్మబడును. Cont. : 94406 38638 [V- 2799]

TO-LET

■ 2 Bedroom House, 2nd Floor, Lakeview Colony, 3rd Street, Podalakur Road, Nellore. Contact : 9440402578. [NA-5517]

■ Nellore Magunta Lay-out, Lectures Colony, Full Furnished Flat, For Rent. Excellent Condition. Subbarao. Ph : 9810975053/ 9310975053. [HA-111]

■ నెల్లూరు, పొగతోటలో గ్రౌండ్ ఫ్లోర్, 1500 Sft. బిల్డింగ్ హోటల్లకు హాస్పిటల్‌కు అనుకూలమైనది. అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 99592 58261, 7093485547. [NA-6936]

■ హరనాథపురం 2వ వీధిలో నారాయణ & రత్నం స్కూలు దగ్గరలో సింగిల్ బెడ్‌రూమ్ ఇల్లు అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. అద్దె 7300, ✆ 9030650916, 6305241071. [NA-24117]

■ నెల్లూరు హరనాథపురం 2వ వీధి, నాగసాయి మందిరం వీధిలో 2Bed Room House, గ్రౌండ్‌ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 8095083977, 9849054028. [NA-6922]

■ నెల్లూరు పొగతోట 1BHK బిల్డింగ్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. ఆసక్తి కలవారు సంప్రదించండి. సెల్ : 7093485547, 9959258261. ఫోన్ : 0861-2337573. [NA-6902]

■ To-Let ఇస్కాన్‌సిటి సెంటర్ నందు స్కూలు, కాలేజి, ఆఫీసు, గోడౌన్‌లకు అనువైన 10,000 Sft. కలిగిన రెడీ బిల్డింగ్ లిఫ్ట్ సౌకర్యం కలదు. (2000 Sft x 5 Floors) Phone : 99898 07560. [NA-24116]

SERVICES

■ బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5505]

■ సితార ఈవెంట్స్ ఆధ్వర్యంలో మ్యారేజ్, బర్త్ డే వంటి ఫంక్షన్లకు ఆర్కెస్ట్రా చేయబడును. కంప్యూటర్ ట్రాక్స్ మా ప్రత్యేకత. కుమార్, 8374699751, 7995399341. [NA-6923]

HOSTEL FOR RENT

■ Running Hostel for Rent at Anjaya Nagar, Gachibowli, Hyderabad, Telangana, 33 Rooms, 84 People are there. Call Ph: 9849034815 [HA-135]

WANTED

■ Apple Berry EM School (Near YSR Nagar, Kothur, Nellore) requires Maths Teacher to teach upto 5th class. Contact : 92464 21791, 98662 31791. [NA-6931]

■ Wanted Female Telecallers Working in Nellore town. Qualification : Inter / Degree. for more details contact : 79938 30909. [NA-6927]

■ Wanted immediately Pre-Primary, Primary, High School Teachers & Pro. Vacancy : Nellore & Kavali. Contact : 91214 34996, 96181 52478. [NA-6924]

■ A well Established Firm in Nellore Required General Manager, Business Manager, Marketing Manager, Business Associates. Contact : 79954 22202. [SCA-25003479]

DOCUMENT MISSING

I, BANDELA NYASAMMA, W/o. BANDELA DEVANANDAM, residing at 9/80, Dandu Street, Near ST. Joseph Hospital, Santhapet, Nellore, SPSR Nellore District- 524001, AP. My Original Link Document No. 473/09 registered at Nellore SRO was lost by me while I was shifting my House at Santhapeta on the way. If anyone found Please inform to the above address or Call : 94406 01469

■ Wanted Experienced Primary School, Kindergarten Teachers (Ladies only) Must be Child-friendly, English Proficiency required. Itty Bitty School, Balaji Nagar, Nellore. ✆ 7660000903, 7660000901 [NA-053]

■ Wanted Pre-Primary, Primary & High School Teachers for all subjects & also wanted Lady PET, Karate, Dance, Drawing, Yoga Teachers to work in a School at Vedayapalem, Nlr-4. Cont. 8374749678. [NA-6933]

■ అనుభవం కలిగిన కారు డ్రైవర్ కావలెను. వివరములకు సంప్రదించండి : 93923 74470, 89191 70963. [NA-11296]

■ ప్రముఖ కంపెనీకి ఇంటివద్దనుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. అందరూ అర్హులే. ఫోన్: 95504 67459 [SCA25003403]

■ కావలెను. కేర్ టేకర్స్ (M/F), నర్సులు, ఆయాలు విజయవాడలో పేషంట్ల ఇళ్ళ వద్దనే ఉండి చూసుకొనుటకు మరియు షిఫ్ట్‌ల వారిగా చూసుకొనుటకు జీతం+వ+భో. ✆ 91608 35559, 78158 35561 [B-58]

■ రాజరాజేశ్వరి ఆటో ఫైనాన్షియర్స్, వేదాయపాళెం SBI ఎదురుగా, నిప్పో సెంటర్, నెల్లూరు నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. సంప్ర॥ 80966 44318 [NA-6932]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థకు కార్, షో రూమ్‌లో డ్యూటీ చేయుటకు ASO సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం. 13,500 – 15,000. సంప్రదించండి. 99089 54793, 77025 77508. [NA-6934]

■ అంజనా ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయుటకు టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ మేనేజర్లు కావలెను. సంప్రదించండి: 89789 78936. [NA-24168]

■ అనుభవం కల్గిన అకౌంటెంట్ కమ్ సూపర్‌వైజర్ నెల్లూరు మిని బైపాస్ రోడ్డు, Opp. TDP Office, HPCL పెట్రోల్ బంకులో కా॥ జీ.15K,Qlf.డిగ్రీ. సంప్ర॥ 8919923469 [NA-24108]

■ RK గ్రాండ్ గెస్ట్ ఇన్ లో రిసెప్షనిస్ట్ మరియు రూమ్ బాయ్స్ కావలెను 30 సం॥ లోపు.సింహపురి హాస్పిటల్ వద్ద, నెల్లూరు – 8886103524. [SCA25003397]

■ KotakLife నందు Advisors,AgencyPartners కావలెను. A : 25 సం॥లు ఆపైన Qlf: Any Degree.గృహిణిలకు&రిటైర్డైనవారికిప్రాధాన్యత. Salary : 20,000/-. 94903 28129. [NA-24170]

■ విజన్ ఆటోమొబైల్స్ Ape ఆటో షోరూం నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్-5, టెలికాలర్స్-25 (లేడీస్), సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ – 25 కావలెను. 77999 10118, 77999 10179. [NA-24110]

■ ప్రముఖ పెస్ట్ కంట్రోల్ కంపెనీలో పని చేయుటకు Telecaller and Sales Executives కావలెను. శాలరీ : 9500 - 15000 +అలవెన్స్. Ph: 7208770077, 8074877939 [NA-6919]

■ నెల్లూరు హరనాథపురం మెయిన్ రోడ్‌లో AMR HP పెట్రోల్‌బంకు నందు డే&నైట్ షిఫ్ట్ లో పని చేయుటకు యువతీ యువకులు (M/F) కా॥జీ:13,000, 8985264143,9494797343. [NA-6930]

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీ: 20-25000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671 [B-1270235]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12,000/-. సంప్ర : 95507 45296 [V- 6722]

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

SHAIK MUTHAHAR BASHA S/o.SHAIK KAREEM SAHEB Residing at Venkatachalam Village & Mandal, SPSR Nellore, Pin 524320. అనునాకు చెందిన 27-12-2001 సబ్ రిజిస్టర్ ఆఫీసు నెల్లూరు రిజిస్టర్ చేయబడిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 9370/2001 జిరాక్స్ తీయించుకోవడానికి నెల్లూరు వెళ్ళగా మార్గ మధ్యమున పోయినది, దొరికిన వారు క్రింది తెలిపిన నెంబర్‌కు తెలియజేయగలరు. సెల్: 9603158555

■ ప్రముఖ ఆఫీసు నందు పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్, జీతం: 15000/- - 20000/-. సంప్ర॥ 9390916550, 7569756990 [SCA25003539]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీ: 18k Ph: 9160900024, 9640400073 [SCA25003536]

■ కన్సల్టెన్సీ కాదు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.7995365999 [HA-538]

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-15188]

■ Virtusa కం అద్భుతమైన వ్యాపార అవకాశం లక్షల్లో కమీషన్, బోనాన్జ, అవార్డ్స్, రివార్డ్స్, ఫారిన్ ట్రిప్, లగ్జరీ లైఫ్, Rtd. ఎంప్లాయిస్, చిట్స్, రియల్ ఎస్టేట్, పోస్టల్ ఏజెంట్స్. సంప్ర॥ 9121350779. [NA-24164]

■ లేడీ ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. Qulf : DMLT / B.Sc. 2 సం॥ అనుభవం. లేడీ నర్సులు : Qulf : GNM / B.Sc. నర్సింగ్ ఆసక్తి కలవారు సంప్రదించండి. Dr. S. Andal Bhaskar, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Cell : 99088 54316, 0861-2328914. [NA-2837]

■ లేడీ కంప్యూటర్ ఆపరేటర్ Qlf : B.C.A / B.Tech, MCA / Any Degree. లేడీ ఫార్మసిస్ట్, Qlf : B. ఫార్మసీ / D. ఫార్మసీ, 1సం॥ అనుభవం. మా హాస్పిటల్‌కు కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. Dr. S. ఆండాళ్ భాస్కర్, లక్ష్మీ ఫెర్టిలిటీ సెంటర్, S2 సినిమాహాల్స్ దగ్గర, పొగతోట, నెల్లూరు. సంప్ర॥ 99088 54316 [NA-2836]

■ మిలన్ లైఫ్‌స్టైల్ నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్‌మెన్స్, హెల్పర్ బాయ్స్ కావలెను. బుచ్చి, కోవూరు, పొదలకూరు, ముత్తుకూరు, గూడూరు ఆ ప్రాంతంలో ఉన్నవారు స్కూల్ యూనిఫాం మార్కెటింగ్ చేయుటకు జెంట్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 93986 44232, 93926 95940. [NA-24115]

■ శ్రీకాళహస్తి ఏర్పేడు దగ్గర స్టీల్ ఫ్యాక్టరీ నందు పని చేయుటకు సెక్యూరిటీలో అనుభవం గల సెక్యూరిటీ ఆఫీసర్ (Ex. సర్వీస్‌మెన్) జీతం : 33,000, 8hrs డ్యూటీ, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ (ASO) (జీతం: 24,000) అర్జెంట్‌గా కావలెను. అర్హత : డిగ్రీ, వయస్సు : 48 సం॥ లోపు, 4 వీక్లీ ఆఫ్, PF, ESI, కలదు. Ph : 94911 09939. [NA-24113]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.